బుద్ధ రత్నకం

ఆచార్య బోధి భాస్కర

ఆదిబౌద్ధ మిషన్ పబ్లికేషన్స్

విజయవాడ - 2.

బుద్ధ శతకం

రచన:

ఆచార్య బోధి భాస్కర

★

ఆదిబౌద్ధ మిషన్ పబ్లికేషన్స్

విజయవాడ - 2.

ప్రచురణ నెం. 1.
ప్రతులు : 2,000.
బుద్ధశకం : 15-9-2578
క్రీస్తుశకం : 14-1-1953

★

వెల :

0–6–0.

★

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు
విజయవాడ-2.



అంకితం

శా॥ రాధాకృష్ణుఁడు తత్త్వవేత్త, జగదారాధ్యుండు, సర్వజ్ఞుఁడు
న్నానాగమ్ములఁ దత్త్వభేదములఁ దాఁ జాటించునట్టి యిలన్;
బోధానందుఁడును 'జితాత్ముఁడు'ను సంబుద్ధుండునౌ గౌతమో
ద్బోధల్ గూర్చిన నాదు బుద్ధశతికంబు న్నందుకో పూజ్యుఁడా!


ఉ॥ ఆంధ్రుఁడవన్న హర్షము గదా యుపరాష్ట్రపతీ! కడింది; నే
నాంధ్రుఁడ, బోధి భాస్కరుఁడ, నాదిమ బౌద్ధమత ప్రచారకుం;
డాంధ్ర కవి ప్రపంచమున నాదర మొప్పఁగ బుద్ధ ధర్మము
న్నాంధ్రమునందుఁ గూర్చి తది యంకితమిచ్చెద నీకు నాంధ్రుఁడా!

మ॥ ఇది నా స్వార్థముఁ గోరి కాదు సుమి, నే నిర్ధారుణిం ధర్మముం
బదిలమ్ముం బొనరింపఁగోరి యిపు డీభాగమ్ముఁ జేపట్టితిన్;
బదివే లిచ్చినఁ దీరఁబోదు ధనలోభంబేని దారిద్ర్యమే
న్మది హర్షించెద నాదు కావ్యముఁ బరామర్శించిన న్మాన్యుఁడా!

ఆంధ్ర ప్రజానీకానికీ, తద్వారా ప్రపంచ ప్రజానీకానికీ

కైకలూరు తాలూకా వరహాపట్నం గ్రామస్థుల సంక్రాంతి

కానుక



బుద్ధం సరణం గచ్ఛామి

ధమ్మం సరణం గచ్ఛామి

సంఘం సరణం గచ్ఛామి

తొలిపలుకు

నాగరికతా పరిణామంలో ఉత్పత్తి పరికరాలనుబట్టి రాతియుగం, రాగియుగం, లోహయుగం, యంత్రయుగం అనీ, సాంఘిక వ్యవస్థనుబట్టి గణతంత్రం (Primitive Communism), నూతధర్మం (Slavery), కుల ధర్మం (Feudalism), ధనతంత్రం (Capitalism), శ్రమతంత్రం (Dictatorship of the Proletariat), సమ తంత్రం (Communism), అనీ స్పష్టమైన దశలు కనుపిస్తున్నాయి. 'కులధర్మం' నుండి 'సమతంత్రం' వైపుకు ఆసియాకంటే యూరపే త్వరితగతిని పురోగమిస్తున్నా, 'గణతంత్రం' నుండి కులధర్మానికి పురోగమించటంలో ఆసియాదే ముందడుగయింది. ఇందులో నాయకత్వం భారతదేశమే వహించింది.

ఒక సంఘతంత్రంనుండి మరో సంఘతంత్రంలోకి మార్పు అవసరమయినప్పుడల్లా ఒక్కొక్క తత్వవేత్త బయలుదేరి సంఘాన్ని ముందుకు నడిపించినట్లు చరిత్ర చదివిన యెవరికయినా బోధపడుతుంది. అయితే ఒక్కొక్క తత్వవేత్త ముందు చూపుతో తన తక్షణ కర్తవ్యాన్నే గాక తరువాతి రాదగు మార్పులనుగూడా సూచించ గలుగుతాడు. బుద్ధుడీ తరగతికి చెందినవాడు.

ప్రపంచంలోకల్లా అతి ప్రాచీనమయిన నాగరికతల్లో ఒక దానికి భారతదేశం పుట్టినిల్లని అందరూ అంగీకరించినదే. అయితే రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా గాని అర్థం గుర్తించ నిరాకరిస్తున్నారు. భారతదేశంలో క్రీస్తుకు పూర్వమే, ఆరవశతాబ్దానికే నూతధర్మం తుదముట్టి కులధర్మం కుదురుకొన్నది. బుద్ధుడు కులధర్మం మీద తిరుగుబాటు నడిపించాడు. ఆ తిరుగుబాటు తత్వం యీనాటికీ మన కుపయోగపడుతుందనే నమ్మకంతోనూ, బుద్ధుణ్ణి గురించి నేడు బహుధా ప్రచలితంగా ఉన్న అపోహలను తొలగించే ఉద్దేశంతోను, యీ శతకాన్ని మీ ముందుంచుతున్నాను. అయితే బుద్ధ ధర్మం ఈనాడు భారతంలో ఎందుచేత కనుపించకుండా పోయిందంటే, కులధర్మాన్ని పునరుద్ధరింప పూనుకొన్న గుప్త రాజుల ప్రతీపచర్యలే కారణం అని గుర్తుంచుకోవాలి.

పాత శ్రేయస్సంతా కొత్తలేదు. పాతదంతా మంచిదని నేనను. కాని పాతలో ఉన్న మంచిని కాలరాయటం తగదు. అయితే అసలు పాతచరిత్ర యేమిటో తెలిస్తేగదా, అందులో యేది మంచిదో తెలుసుకొనగలిగేది? అందుచేత పాత చరిత్రను ప్రజల కెఱిగించడానికి 'ఆది బౌద్ధ మిషను' పూనుకొన్నది. ఈ కృషిలో మీ చేయూత ఎంతైనా అవసరం. మిషన్ త్వరలో వెలువరించబోయే "సంబుద్ధ" అనే మాసపత్రికకు మీ చందాలను ముందు పంపితే సంతోషం. వివరాలకోసం ఉత్సాహమున్నవారు ఆది బౌద్ధమిషన్, విజయవాడ-2 అడ్రసుకు వ్రాయ ప్రార్థన. సెలవు.

విజయవాడ.
16—1—1953

ఆచార్య బోధిభాస్కర,
కృతికర్త.

బుద్ధ శతకం

చ॥ ఎవనిగుఱించి గాథ లవి యెన్నియొ పుట్టి యిల న్స్రవించెనో,
యెవని స్మరించుచుందురిల 'ఏషియ'లోని ప్రజ లున్మదంబుతో,
నెవని మతమ్ము యింతవఱ 'కిండియ' కీర్తికిఁ బట్టుకొమ్మయై
యవనిఁ జరించె, నట్టి మహిమాన్వితు నిన్నుఁ దలంతు బుద్ధుఁడా

ఉ॥ 'బుద్ధచరిత్రఁ' గూర్చెఁ దగఁ బూజ్యుఁడు నాకుఁ బితామహుండు తా
సిద్ధుఁడు 'చెళ్ళపిళ్ళ'; యిక శిష్యుఁడు 'కాటురి' మద్గురుండు తా
నిద్ధరఁ 'బింగళి'ం గలిసి యేర్పడ వ్రాయఁడె 'సంఘగాథ'; నే
బద్ధమొనర్తుఁ 'ధర్మమునుఁ' బండిత మాన్యముగాఁగ బుద్ధుఁడా!

మ॥ ఒక వందన్ రచియింతుఁ బద్యముల నా యొజ్జల్ఖళీ, భాస్కరా!
యిక నీకుం గవియన్న గిర్గారులు తా మీయం బనేమో యన;
నొక సామ్రాట్టువు నీవు సర్వులును నే నోయీ యన న్సంపద
ల్సకలంబాసి శ్రమించి కన్గొనిన సత్సారమ్ముపై బుద్ధుఁడా !

మ॥ కృతి నేఁ జేసెద నీదు ధర్మ మిల నుత్కృష్టంబుగా జూపఁగన్;
గతియందుం గల దోషము ల్వెలికి లాగంజూడఁగా నేమి? నేఁ
బ్రతినం బూనితి భూమి నందరికిఁ ద్వత్ప్రశస్తి బోధింపగ,
స్వితముం దప్పిన భారతీయులనుఁ గవ్వింతుం బగర్ బుద్ధుఁడా !

మ॥ అనఁగాఁ గొందరు, వేరువేరగు నెబ్బార్థమ్ములున్? కైత తా
విన సొంపుం గలిగింప నర్థమును భావింపంగఁ బోకుందురో ?
మనలో మాటకు మూఢభక్తు లిల నామాట ప్రశంసింతురే ?
తినుబో నాల్కనుఁ దాటిపట్టినఁ బంధింపన్నెటు ల్బుద్ధుఁడా !

చ॥ చెడుగుడుకూత నాకవిత, చెంగనము ల్వరవళ్లు ద్రొక్కుడి,
న్నడువఁగ నిచ్చగింపదిక నాతి స్వతంత్ర నటంచుఁ బల్కెదుర్,
దడుపొక యింత లేకఁ దగ ధర్మము జెప్ప నికేరికైన., బో!
ఒడబడదింక నేముసలినో వరియింపఁగఁ దాను బుద్ధుఁడా !

ఉ॥ బుద్ధుని పేరు చెప్పఁగనె పొంగును లోకము శాంతివాంఛమై,
బుద్ధుని మాట విన్న వెసఁ బొంగును లోకము సామ్యవాదియై,
బుద్ధుని గాథ లెంచి మదిఁ బొంగును లోకము కీర్తి కాంక్షఁ; సం
బుద్ధుని పేరు నెత్తఁగఁ గుబుద్ధులు క్రుంగె నంత బుద్ధుఁడా !

ఉ॥ రక్షణ సేయఁగాఁ బ్రజల రాజ్యము వీడి, శ్రమంబు సైచి, సీ!
భిక్షువుఁ బాత్రఁ జేతనిడి, భీతినివీడి, పరిభ్రమించి, యా
మోక్షము మోక్షమంచుఁ గడు మోసము సేసెడి మూకనంతటి
న్నిక్షణఁ జేసి, యందరినొ శీలమునం దమిఁ గొల్పి బుద్ధుఁడా !

మ॥ లిపియే కాన్పఁగరాని కాలమునఁ బాళిభాష నీ ధర్మము
న్విపులమ్ము న్బొనరించి, నల్దెసలకు న్బంపి నీ శిష్యుల
న్విపినమ్ముల్ నగరమ్ముల న్నొకటిగా వేవేఁ బ్రచారించి, నీ
రిపు సంఘమ్ముల నుత్తరించి, జయభేరి న్వేసితో బుద్ధుఁ?

శా॥ దండంబుం ధరియింప రే ఋషులు నిద్ధామంబుఁ బాలింపఁ, గో
దండంబు న్వెసఁబూని రాఘవుఁడు తా దండింపఁడే రాము, బ్ర
హ్మాండంబుం దగ నూపఁడే హలముచే నా యాదవుం; డౌర! నీ
యండం జేరిన సంఘమేకదనె నీ యణ్వాస్త్రమో బుద్ధుఁడా !

ఉ॥ దేవుఁడ నంచొకండు, మరి దేవుని పుత్రుఁడ నంచు నొక్కఁడున్,
దేవునిదూత నంచొరుఁడుఁ జెప్పఁడె యేమియొ యింజకమ్మగా !
నీ విట ధర్మచక్రమును నిల్పఁగ దేవతలందరు న్వెసన్
బ్రోవయి మ్రొక్కరేఁ భువినిఁ బ్రోవుమటంచను తాము బుద్ధుఁడా!

చ॥ భువి నిపుడున్న పెద్దమతములు ప్రకటింపఁగ మూఁడె; యందును
న్నివులఁ బురాతనమ్మయి రహించును నీ మతి; మద్విశాఖలై
యవని ననాత్మవాదమున నాదట ముంచఁగ, హిందువుల్ఖళీ !
యువిదలమాడ్కి నీవు నొక యుజ్వల దేవత వండ్రు బుద్ధుఁడా!

చ॥ మతములటన్న మూఢు లణుమాత్రము యోచన లేక దేవుని
స్సతము భజించుచుండుటయె సారమసం దలఁతు రీ యిలన్,
గత మది యేమొ చౌర్యమును ఖండనఁ జేయుఁగ, నాదుదాసికిన్
బతిచెంక ద్దైవమంచు నవి పారము సెప్పఁగ నేల? బుద్ధుఁడా !

చ॥ మతము లనన్నయుం గలిగె మానవసంతతి నుద్ధరింప, నే
వితమునఁగల్గె నన్ని మతిభేదములంచును బల్కరే భువి
స్మతి యొకయింత లేకఁ దగ మాటలయర్థ మెఱుంగకన్ ఖళీ!
మతమును వాదమున్ 'ఇజము' మాటల భేదము కాదె బుద్ధుఁడా!

మ॥ కనమే కాంగ్రెసు కమ్యూనిస్టులన నిక్కాలమ్మునన్ వాదము
ల్వినమే పెక్కులు; లక్ష్యపేరు లవి విస్వీథిం జరింపంగఁ దా,
మనగాఁ బోడియె యజ్ఞతన్మనిగి నే నన్ని సమమ్మంచు; లే
దనగాఁ జెల్లనె భేదము న్మతములం దావంతయు న్బుద్ధుఁడా !

॥ ఇలఁగల యెన్నియో మతములేర్పడ మానవసంతతికి౯, భళీ!
కల మతము ల్సమస్తమును గాదిలి మ్రొక్కఁగ దేవతాళి; ని
ర్మల మతు లాదిబౌద్ధులును మాన్యులు సింహళవాసు లెన్నఁడున్
దలఁపరు నిన్ను దేవుఁడవు, ధర్మమునే శరణంద్రు బుద్ధుఁడా!

ఉ॥ చారిక జీవులయ్యుఁ దొలిసారి 'లిపిం' గనుఁగొన్న శిలో-
నారయఁ 'జీన'యందుఁ దొలి యచ్చుయమర సమకూర్చుప్రజ్ఞతోఁ,
బారము ముట్టఁ దర్కమును బదముఁ జేసిన బుద్ధిమత్తనే
పారిన బౌద్ధులన్ భువిని భాసిల జేసితివీవ బుద్ధుఁడా!

ఉ॥ క్రీస్తుకుఁ బూర్వమీవు విచటఁ గీర్తనసేయఁగ జ్ఞానమార్గము
న్విస్తృతమయ్యెఁ, బో, కళలు విద్యలవెన్నియొ భౌతికమ్ములా;
ప్రస్తుతిసేయఁ దా యవనభాస్కరు 'ఫాలికుజాండు' రింకను
న్విస్తృతముల్ నొనర్చి రటఁ బ్రీతిని గ్రీకులు వాని బుద్ధుఁడా!

మ॥ 'దయ లెక్కి' క్సైవ డబ్బుసొమ్మగును, హో, డంబంబుగాఁ బల్కఁగ?
న్నియమింపం దొలి నీవు, సోక్రెటిసు దానిం గ్రీసులో నేర్పఁడే!
పయనించె న్నది రోముకుం, బిదప నా పాశ్చాత్య దేశమ్ములు
న్నియమం బొప్పఁ బఠించినంతఁ జెడునే నీ ధర్మమో బుద్ధుఁడా!

చ॥ అయినను గ్రీసునందు జను లంతకు మున్ను మలంచి బొమ్మల
న్నియతినిఁ బూజసేయు టది నీతియటంచుఁ దలంచి కొల్వఁగా,
నియమమువీడి బ్రాహ్మణులు శిల్పరె యిచ్చట నీదు బొమ్మల?
క్రమమున బ్రాకె బొమ్మలిక రాజ్యములన్నిట నిల్చె బుద్ధుఁడా!

ఉ॥ క్రీస్తను యూదులొకండు పరికించి యిలం గల బొమ్మపూజఁ, దా
'నాస్తి గదోయి! దేవునికి నామము, రూప'మనంగ నాతనిన్
గస్తిని ముంచి, కంబమునఁ గట్టియు, యూదులు గండుమూర్ఖులై
మస్తము ముళ్ళతీగ నిడి మాయురె! చంపిరిగాదె బుద్ధుఁడా!

ఉ॥ క్రీస్తునె దేవుఁడంచు భువిఁ గీర్తిపుడుఁ బూజలు సేయఁగా బ్రజ,
ల్మస్తకము త్రెగ క్నడిక మాహాత్మ్యముఁ గూల్చఁడె తా మహమ్మద;
పుస్తు తురుష్క బాధలవి ద్రోలఁగ గ్రీకుల రోమునకు, క్నటన్
క్రైస్తవ కొవు చేయు చెడుకర్మలఁ ద్రుంపరె వారు బుద్ధుఁడా!

ఉ॥ దేవుఁడనంగ సర్వమొక తీయుతఁ డన్నను, నీవు చెప్పవే
"బ్రోవనుఁ జూపఁగల్గు దిక్కఁ దోడ్పడఁజాలను జ్ఞానసిద్ధికై,
నీవయి దారియందు నెసఁగ ల్వాఁ దొలంగు నవిద్య" యంచు, న
బ్భావము వీడి బొమ్మలకు భక్తిఁ జూప ఫలంబె? బుద్ధుఁడా!

ఉ॥ దేవుఁడ నంచు నిన్గొలువ దేశము లన్నియొ, యీసుచే నిటన్
బ్రోవయి బ్రాహ్మణోత్తములు బుద్ధుఁడు వేరొకఁడంచుఁ బల్కరే?
నీవొక రాజువోట నిల నీమత మింతగఁ బ్రాకెనంట; యూ
రా! విను, రామకృష్ణు లిల రాజులుగారొకొ తాము బుద్ధుఁడా!

ఉ॥ కావ్యములన్ని నీ వెనుకఁ గాదె రచించిరి సంస్కృతమ్మునన్?
దివ్యము నాది కావ్యమన దీటగు సందొక రాముగాథయే;
భవ్యమనంగఁ దత్కథను భావనఁ జేసెఁ గిరాతుఁ డొండనన్
భావ్యమె రాముఁడం చొకఁడు భాసిలె నీయిలనంట? బుద్ధుఁడా!

ఉ॥ "పంచమవేదమన్బిరుదు భారతకావ్యమునంద రూఢియా,
నంచితరీతిఁ జెప్పినది యాదిమ భారత సంవిధానమున్;
సంచితమయ్యె నార్యుల ప్రశస్తతరమ్మగు పూర్వజీవితం
బెంచఁగ వేదమం దనుచు నిమ్ముగఁ బండితులంద్రు బుద్ధుఁడా!

మ॥ ఒకవోనైన నధర్వ వేదమునె నీవాక్కింతయున్మెత్తవే
లోకో? నీ వైరులు సైతముం దడవఁగా నుంకింపరే చర్చలన్?
ఇక నీ పిమ్మటఁ బుట్టు భారతమునం చేఁ జెప్పఁగాఁ బోలదో?
యిక వాదమ్మది యేల? వేదములు మూఁడేగా నె మున్బుద్ధుఁడా!

మ॥ కలరో లేరో యెఱుంగఁజాల మిపుడా కాలమ్మునం గృష్ణుఁడు
న్బలరాముం; డిక నీవు దక్కఁ గలరే భావింపఁగాఁ దేవుఁడున్?
బలుకం జొచ్చిరి నీవ లేవనుచు దుర్భాష ల్మహాయానుల
న్మలినాత్ముల్గుమిఁ గూడి కొందరద నీ మార్గమ్మె? సీ! బుద్ధుఁడా!

ఉ॥ ఆర్గురు బుద్ధులుండిరని యంటివి నీవిల నీకు మున్న, వా
రార్గురు నీదు ధర్మమునె యాడిటు నిల్పుట నిభ్భువిన్, భళీ!
యార్గురటన్న నీమ మరయం గనరాదని యంటిగాదె! నీ
వార్గురి నేడుఁ జేసితివి యాపయి నెందరు లేరు? బుద్ధుఁడా!

ఉ॥ హిందువులన్న పేరు తొలి సీంనముగాఁ దలఁపోయ భారతం,
బంద మటంచు నెంచి యిపు డందరు హిందువులే యటంద్రు, సీ!
మందమతు ల్యథార్థమును మాహాత్మ్యముచేత నెఱుంగఁజాల. రీ
వెందును హిందుదేశమని యెన్నఁడుఁ బల్కవుగాదె బుద్ధుఁడా!

శా॥ ఉన్నాడొక్కఁ డుమామహేశ్వరుఁ డన న్నుద్ధారముం జేయఁగా;
విన్నాణమ్ముగ వెల్కిఁదీసి యొక ఋగ్వేదోక్తమంత్రమ్ముఁ దా
మిన్నున్ముట్టఁగ నార్చుచుండె నిట దుర్మేధన్ బ్రయోగించి, యో
యన్నా, హిందువులన్న పేరు మనదే యంచున్, భళీ! బుద్ధుఁడా!

ఉ॥ తాతకు నేర్పఁగాఁ దరమె దగ్గు; లిలన్నినుమించి యేరు మా
ప్రాత చరిత్రఁగూర్చి తగఁ బారము ముట్టఁగఁ జెప్పఁగల్గుఁ బో!
సూతుఁడు శౌనకుండు మరి సోదెకునైననుఁ గానరారు నీ
ఘాతముల న్భళీ! త్రిపిటకమ్ముల నెచ్చట నేవి బుద్ధుఁడా!

చ॥ అయిననుఁ జెప్పుచుందు రిట సంతకు మున్నుఁగలట్టి గాథల
న్వాయినము గాఁగ వ్యాసుఁడల వ్రాసెనటంచును; పేరులన్న నో
నయమగు నేటి వ్రాతలఁ గన న్నగు నట్టివి; నమ్మరేరు న
న్భయమున నీతిఁ జెప్పు మన ప్రాతపురాణములంద్రు బుద్ధుఁడా!

చ॥ కులములు గోత్రముల్లలవె! కుట్రయనందగుఁ గాకఁ, జెల్లునే
కలియుగమందు ద్వాపరపుఁ గర్మయు ధర్మము? కృష్ణుఁ బ్రాభవ
మ్ముల నదియెంత జెప్పినను నేమి ఫలం, బది త్రేతనుండనే?
యలవియె యేరికైన నిను నంటగ నీ యుగమందు? బుద్ధుఁడా!

మ॥ కులము న్గోత్రము లంచు దేశ మరరే! ఘోరమ్ముగాఁ జీలదే,
బలమున్ గోల్పడి ఛిన్నభిన్నమయి పల్బాధల్భరింపం బ్రజల్?
చలమున్వీడి చరిత్ర సర్వమును వే సంధించి చూడంగ, జా
తు లవెన్నో యిటవచ్చి కూడవె? నదీతుల్యంబుగా బుద్ధుఁడా!

చ॥ కులము లటన్న హిందువులు గొప్పగఁ జూతురు; మాంసరక్తము
ల్మలమును మూత్రమున్ జెమట మానిసులన్నమహాఁగదా! యికన్
గలదె నిజమ్ము నీదు గుణకర్మలఁ బోలును నీ కులమ్మనన్?
ఇల గుణకర్మము ల్పుటక నేరకెఁ గల్గవుగాదె బుద్ధుఁడా!

ఉ॥ ద్రావిడు లార్యులు స్వపదంబును మీఁదఁ గుమారు లాపయి
న్భావనసేయ నెందరిట బల్మిమెయి న్వాడి నెత్తివచ్చిరో!
యేవ జనంపఁబల్కుఁ దగ దేరికినైన "మహమ్మదీయులే
పావన భారతీయులకు బద్ధ విరోధు"లటంచు బుద్ధుఁడా!

చ॥ ఎఱిఁగి యెఱింగి నీవయిసి నెన్ని యబద్ధము లల్లినం ధరన్
దరమగు నెట్లు దబ్బరలఁ దథ్యముసేయఁగ? "సర్వ దుఃఖ సం
హారణముదక్క ధర్మమున నన్యము సున్న మహాత్వమెద్దియే,
నరమర లేని సత్య మిది"యంచు వచించితిగాదె బుద్ధుఁడా!

మ॥ అరెరే! రాజులపంచఁ జేరి యతిహేయంబుం బనుల్సేయఁగా
ఏరకొన్నట్టి యధర్ములెంపరో కడు న్ద్రోహమ్ము నౌసంచుఁ దా
మరయ న్జాలకఁ దృష్ణచేఁ, దమకుఁ దామాచార్యులై, బౌద్ధుల
న్బిరుదుంబూని నటింపరే యిలను నీపేరన్ గటా! బుద్ధుఁడా!

ఉ॥ సారమొకింతలేసి పదజాలము నూదుచు నిల్లువీడి యే
గారడి విద్యనో కఱచి కాలముఁ బుచ్చెదు వారిచేఁ బ్రజ
ఘోరముగాఁ బురాకృతపుఁ గోతినిఁ గూలఁగ నుద్ధరింపవే
'కారణధర్మము' న్నరపి కార్యమునం బురిఁగొల్పి బుద్ధుఁడా!

మ॥ అయయో, తృష్ణయె దుఃఖమంతటికి మూలాధారమంచుం దగ
న్నియతిం జేయఁగ నీవు ధర్మములను, దాసస్త్రీవి నీ శిష్యులే
భయముం లేక మనంబుల న్నడపరే పాపంబులం బెక్కముల్
దయయు న్సత్య మహింస శౌచములు సత్యాద్యంబులన్ బుద్ధుఁడా!

ఉ॥ ఎవ్వనిచే జనించు జగ? మెవ్వనిలోపల నుండు లీనమౌ?
నెవ్వనియందు డిందుఁ? బరమేశ్వరుఁ డెవ్వఁడు? మూలకారణం
బెవ్వఁ? డనాదిమధ్యలయుఁ డెవ్వఁడు? సర్వముఁ దానయైన వాఁ
డెవ్వఁడు లేడటంచు భువి నెన్నఁడెఁ జాటితి గాదె బుద్ధుఁడా?

ఉ॥ "దుఃఖము, దుఃఖకారణము, దుఃఖనిరోధము, తన్నివృత్తికై
దుఃఖము లన్వరించు టతి నిశ్చయము న్నిశ్చయదు మార్గమంచు, మ
దుఃఖనివారణమ్మునకుఁ గోరెడు సత్యములుర్వ నార్యముల్, హో,
దుఃఖముఁ ద్రుంచు మార్గమది దోసిలినిం" డని యంటివి బుద్ధుఁడా!

ఉ। "దుఃఖము దుఃఖకారణము దుఃఖముఁ బాయుఁడు దూరముగా నిలన్,
దుఃఖతతు లంతటిం దరితినామము కొండలనంచుఁ జెప్పి, మా
దుఃఖనివారణమ్మునకు ముక్తిపథమ్ము లగును దుస్సహమ్ములై
దుఃఖముఁ ద్రుంచు నీ ప్రపంచ సామ్యము" లంటివి కాదె బుద్ధుఁడా!

ఉ॥ జన్మపరంపరం దునుమఁ జాలునటందురు పండితబ్రువుల్;
జన్మము పాప మంచెఱుఁగఁ జాలరు మూర్ఖులు తా; మిక "న్మృస
జ్జన్మము కల్గు నాత్మ"కన శాశ్వతవాదు, లనాత్మవాదికిన్
"జన్మము తృష్ణ" కంచు భువిఁ జక్కఁగఁ జాటితి కాదె బుద్ధుఁడా!

ఉ॥ కష్టముఁ జేయకే ఫలముఁ గల్గఁగఁ బోదిల నేరికిం జుమీ !
దుష్టముగానఁ దృష్ణ యిక దుఃఖమునే సమకూర్చు నిబ్బువిన్;
దుష్టినిఁ జెంద నభ్యుదయ మార్గముల మూలము కాదె? నీవిఁకన్
దుష్టికిఁ దృష్ణకు న్నడిమి త్రోవనుఁ జూపితి కాదె బుద్ధుఁడా !

మ॥ జైనులహింస యంచుఁ గడు ఘోరదుస్తర తప మాచరింపఁగా
దానఁ దొలంగకున్నదను దైన్యము తృష్ణను వీడకంటివే !
హీనమతుల్ జరిత్రల నహింసయె నీదగు ధర్మమంచు నీ
జ్ఞానను వీడి వ్రాసిరిట సందియ మోసముఁ జేయ బుద్ధుఁడా !

ఉ॥ మూర్ఖులుచేరి కొందరిల “బుద్ధుఁ డహింసను బోధఁ జేయఁగా
గాఢ నిశీథ మంతటనుఁ గ్రమ్మికొనెన్వడి. భారతావని
న్మూర్ఖ మహమ్మదీయు లిక బూడిదఁ జేసి” రటంచుఁ బల్కరే ?
రూఢ నెఱుంగకుండఁ దెగ రోషముఁ జూపఁగనేమి! బుద్ధుఁడా !

మ॥ అనవే తొల్లి యజాతశత్రుఁడు పొంగి నన్యాయమ్ముగాఁ గోసలా
వనిపై నెత్తి ప్రసేనజిత్తు నని కాహ్వానించి యోడింపఁగా,
వినఁగా శిష్యులు ‘వాఁడు పాపి’ యనరే? నిర్వీర్యంబు నీ ధర్మ మం
చను వారిద్ది యెఱుంగఁగాఁదగును మర్యాద న్వెసన్బుద్ధుఁడా !

చ॥ తిరిగి ప్రసేనజిత్తు తగఁదీయఁగ దెబ్బకు దెబ్బ, నీవు న
త్తరినిఁ బ్రశంసఁ జేసితివి ధర్మజయంబని యాతనిందగ;
న్మురియఁగ నేమి దుష్టుఁడిల ముందటి గెల్పున? మీఁదఁ గల్గు దు
ర్భరమగు నోటమింగని పరాభవ మందఁడె తాను బుద్ధుఁడా !

శా॥ గాంధీగారొక బుద్ధుఁడే యనుచుఁ బల్కన్విందునే; నట్టులే
యంధుం డొక్కరుఁ డాకసమ్మున భళీ! యందందుఁ దాఁ దిగ్గుచు
న్సంధింపం దన బాణముం భువిఁ బడెన్ 'సంపంగి' యన్నట్టి, తా
ద్గంధంబుం గని మూర్ఛిలెం జగమునం గాదందుమే బుద్ధుఁడా!

శా॥ హింసాహింస లటంచుఁ బల్కుదు కడున్ స్థేయమ్ముగాఁ బల్కుచున్
ధ్వంసంబున్బొనరింత్రు ధర్మము నవిద్య న్మగ్నుటం జేసి, యే
హింసం జేయనివాఁ డెవండొ యిలపై? హింసింపరే జీవుల
న్మాంసంబున్ బలు శాకముల్ వడయ నీమంచు ల్లహో! బుద్ధుఁడా!

చ॥ అది యటు లుండనిచ్చినను నాపఁదరంబె క్షణక్షణమ్ము దా
మదియును నిద్రయుం బడయ నాదట నిట్టటు దిర్గినప్పుడే
పదికినిమించు లక్షలనొ పాదములం బడి ద్రొక్కు జీవులన్?
'జదివినవానికన్న నిక జాకలి మే' లనసిల్గ బుద్ధుఁడా!

మ॥ "ఎవరో హింసను జేయుటద్ది యిల నేరో వాదము ల్వచ్చినన్?"
అనరే కొందరు హీనబుద్ధి, కడుఁ దృష్టాంతబద్ధాయుండియు
జ్జనునే లోకుల తప్పుఁ బట్టగను లజ్జన్వీడి సీ! నవ్వగా
వినమే బెజ్జముఁగల్గియుం బగడ గుర్వొందం భళీ! బుద్ధుఁడా!

ఉ॥ హింసయనంగఁ దృష్ణఁ గడు హెచ్చునటుల్ పసిఁ జేయు కర్మయే;
హింసయనంగ మానవుల హీనముగాఁ దలపోయుటే సుమీ!
హింసయనంగ నజ్ఞతను హెచ్చగఁజేయు మతప్రబోధమే;
హింసయనంగఁ దోటి బలహీనుల దోచుటగాదె బుద్ధుఁడా!

శా॥ సమ్యగ్దృష్టి గడింప మానవుఁడు సత్సంకల్పము ల్గల్గఁడీ,
సమ్యగ్జ్ఞానకళల నాసచు స్థిరత్వము సత్కర్మలం జేయుచు
న్సమ్యగ్రీతిని జీవికం గడుపుచు స్వాత్మానుసంధానా యుక్తుండై
సమ్యగ్యోగ సమాధిఁగాంచు స్మృతిచే సద్ధర్మము న్పుష్టుండా!

మ॥ కనఁగా సత్య మనిత్య మిందు భువిఁ; యికార్యమున్ మిథ్యమున్ దా
మనఁగా ... మారకుండఁగ ననాత్మం ...టు; విజ్ఞానమా?
తనువుం దేహము కష్టమై దనుక, మిథ్యాగ్రంథముల్ ... సం
చనఁ జే నీవది గుర్తెఱుంగుటయ సమ్యక్దృష్టియా గుప్తుండా!

శా॥ సంకల్పింపరు నీ సమానవులిల సంఘంబు సేవింపఁగా,
సంకల్పించియు మస్తము ల్ఫలితము న్కాంక్షించి వెన్కాడెఁ, ద
త్సంకల్పంబులను త్తము ల్క్రమముగా సాధింపఁగాఁ బూనరే?
సంకల్పంబిక స్వార్థమే యయినఁ గామంబు ల్గదా గుప్తుండా!

ఉ॥ మొత్తపు మాటలం జనుల మేలును జెప్పుచు నుండగావలెన్;
చిత్తమునందు స్వార్థమిడి చెప్పగరాదిల సత్యమేని, మో;
రిత్తగ నొవ్వఁజల్కుటది రీతియె గాదిక నేర్చికొంజుమీ!
చిత్తమునందు హాస్యముల జెప్పగ ధర్మమునే గుప్తుండా!

చ॥ మిపుల దురాగ్రహమ్ము మితిమీరిన శాంతియు మానరామి, పో
తవిలి దురాశయుంచో మరి దానములందో చరింపరాదు, సూ
గవిసి దురాక్రమంబునకో కాక విరాగముచేత భిక్షకో
భువిఁ గడంగ కే కలుగు పుణ్యఫలంబులు తాము గుప్తుండా!

ఉ। సేద్యముఁ జేయువారికిలఁ జేలను విత్తన మీయఁగావలె;
విద్యలఁ గల్గువారికయి వేతనము ల్సమకూర్పఁగాఁదగున్;
హృద్యముగాఁగఁ బామరుల నీయిల జ్ఞానులఁ జేయఁగొప్పెడిన్;
విద్యయు ఖాద్యముం దఱుగ పీడదు దుఃఖ మొకింత బుద్ధుఁడా!

శా॥ వ్యాయామమ్మది చేయకుండ బలియ, న్వ్యాసంగము పో నైమ్య; లే
మాయాసమ్మును లేకయున్న సిసి, యానామిరా! యండ్రిలన్,
నే యత్నమ్మును జేయకున్నఁ గలదే ; ర్వాణ సౌఖ్య? మ్మికన్
గాయాకల్పముఁ జేయ జ్ఞానమెటులన్ గాంచంగనౌ బుద్ధుఁడా?

ఉ॥ కుక్కనుఁ జావబాదినను కొంపల దూరుచునుండు గూటికై
ముక్కవకోడ; లగ్గది యమానుషమాటను; మానవుండికన్
దక్కిన జీవరాశివలె ధర్మము మర్వఁగఁ జెల్లునే భువి?
న్మక్కునఁ దుమ్మివేయ స్మృతి బుద్ధియెటుల్ వికసించు? బుద్ధుఁడా!

ఉ॥ గూఢమతంబ్రదు ధర్మమును కొందరు బోధలు, పామరుల్గదే!
మూఢతఁ బెంచుఁగాక, మరి ముక్కును మూసికొనంగ నేమగున్?
గాఢసమాధి యందుఁ గడుఁ గాఢముగాఁ దలపోయుటం గదా
రూఢిగ ధర్మమార్గము ప్రరూపణమయ్యెను నెంచ బుద్ధుఁడా!

ఉ॥ బట్టకుఁ బొట్టకై భువినిఁ బాటది తప్పదు; భిక్షమెత్తుటో,
మట్టముఁ జేసి భూమినిక మానుగ సేద్యముఁ జేయుటో తగున్;
గొట్టుట దొక్కటే తరుగు కుంటికి భిక్షము నెత్తఁగా నిటన్,
గట్టిగ జీవికం గనుపఁ గోరినభూమియె లేదు బుద్ధుఁడా!

ఉ॥ భోగముల న్మనింగి కడు పొంపిరివోఁ బతనమ్ము తప్పునే?
రాగముఁ బెంచు, సర్వమును రావల నాకసింపించు, నంతఁ దా
రాఁగల దొక్క దుఃఖ, మిక రాలఁగఁ బోదొక రవ్వయేని, పో
భోగమువంటి శత్రువిలఁ బోల్పఁగ లే దొకటేని బుద్ధుఁడా!

ఉ॥ ధీరుఁ డిలం గలట్టి యపథు ల్గురుతించి మెలంగుచుండు, పో
భూరి గుణాఢ్యుఁడౌట నిక మూఢునిమాడ్కి భయంపడండు తా
నేరికి, సంకెల ల్గలుగ నిప్పవి కొయ్యవి, యంతకంటెనున్
ఘోరముగాఁ దలంచు దన కుండలము ల్సతిఁ బుత్రు బుద్ధుఁడా!

ఉ॥ సన్యాసు ల్భువి నిప్పు డిల్లువిడి కాషాయమ్ము మైఁ దాల్చియున్,
అన్యాయంబుగ విత్తముం బడయుఁగా నందందుఁ గారాడుచున్,
అన్యుల్ జేయు పరిశ్రమం దమకు నై యాశింప రే? కాక, పో
శూన్యమహ్మా పరమాత్మఁ గోరి యెవఁడే న్నుపేక్షించునే? బుద్ధుఁడా!

శా॥ సన్యాసంబన శక్తిమంతుల వృథా సాకంగఁ బోకుంటయో,
సన్యాసంబన స్వార్థదృష్టి నిల దుస్సంపాదన న్మానుటే,
సన్యాసంబన సంఘసేవకయి సత్సాంగత్యముం జేయుటే,
సన్యాసంబన సర్వుల న్సమముగాఁ జాటించుటే బుద్ధుఁడా!

ఉ॥ భావము లెన్నియో భువినిఁ బైకొని మానవులన్ గలంచు, నా
భావములందుఁ గొన్ని యె స్వభావములై చను, నందునున్ భళీ!
భావన సేయుఁ దగ్గ వొకపాలయి యుండును, వానిలో మముం
బ్రోవఁగఁ జాలు నెన్ని? యవి బుద్ధినిఁ గాదె జనించు బుద్ధుఁడా!

ఉ॥ ఒంటరిపాటు మేలిలను నోజము తాఁ జెడకుండ నుంటకై,
తుంటరి స్నేహమెల్లఁ జెడు త్రోవల కీడ్చుటకే యగుంజుమీ!
యొంటిగ యోచన న్సలుప నొప్పను గాకొక మూర్ఖసం ధరన్
జంటగఁ జేసికొన్నఁ గల శక్తియు నాశమునొందు బుద్ధుఁడా!

ఉ॥ హేతువులేని కార్యమును, శ్రేయము కానిది స్వార్థచింతయున్,
ఖ్యాతము కాని పుణ్యమును, పుత్రులఁ గూర్చిన లోకసేవయున్,
శీతము లేని చందనముఁ, జిత్తములంబున శాంతిలాభమున్,
బోతును వీడు పెంటియును భూమి నెటన్ గనరావు బుద్ధుఁడా!

మ॥ మనసే మూలము శోకమంతటికి; ధర్మంబుల్ధరంగల్గ నా
మనసే కారణ, మొందు కాదు సుమీ! కామంబుల్మహాదబ్బధ్యహా
మ్మనఁగాఁ జెల్లునవన్ని భావములె, ద్రవ్యంబందు లేదొక్కఁడు
న్మనవే పేరులు వేయి పుట్టగొడుగుల్మాడ్కిం ధరన్ బుద్ధుఁడా!

చ॥ మనమున కల్మషం బునిచి మాటల నాడిన దుఃఖమింకఁ దా
ననయము వెంటనంటు భువి నాదట స్వాస్థ్యము నామమంటలెన్,
ఎనయగు దుఃఖమంతమున నెగ్గగు చేష్టలఁ జేయ నేరికిన్
గనరథ చక్రము ల్లాయము కాళ్ళను వీడనియట్లు బుద్ధుఁడా!

శా॥ ఆకాశంబున రెక్కలన్నెగురనీ, యబ్ధిన్మునుంగంగనీ,
యేకాంతంగల కొండ గహ్వరమునందే మూలనో డాగనీ,
ఛీ, కోపంబున నైన నొక్కచెడుఁ దాఁ జేయంగ నేవారికిన్,
'లోకేత్వమ్మును దాఁకు నొమ్మ'నరయన్ లాభమ్ములన్ బుద్ధుఁడా!

ఉ॥ తప్పది చేయుచుండుటయు దాసుడనంటయు మానవాళికి
నొప్పునె? చేయరానివి కొడ్డినఁ దప్పునె దుష్ఫలంబు తాఁ?
జెప్పుము బ్రహ్మయైన నిలఁ జేసిన తప్పును బ్రాంపఁగల్గునే?
చొప్పది తప్పినం ఘటము సొట్టనుఁ దీయఁగనౌనె? బుద్ధుఁడా!

శా॥ ఈలోకమ్మున శిక్షతప్పదన నేనేదోషముం జేసిన
న్నాలోకమ్ములఁగోడ నేమిపనియో? ఆమెట్ట వేదాంతులు
న్సాలోక్యమ్మునుఁ గోరి చేయు తపమాశం జంపునే? యింక వా
రే లోకమ్మున కేగినం దొలఁగునే యీదుఃఖమో? బుద్ధుఁడా!

శా॥ ఆమాటన్నను ముక్కుఁబట్టుకొనఁగా నాయాప్రబుద్ధు ల్వ్యస
న్నామీదంబడ జూతు 'రీయిలను నానారీతులన్ బల్వురే
మేమో చేసియు శిక్షలేకఁ గడు హాయింబొంది జీవింతురం'
చే, మందున్నిక? ధర్మసూక్ష్మ మదె యంచే జెప్పెదఁ న్బుద్ధుఁడా!

ఉ॥ చిత్తమలంబులో జనులుచేసెడి దాన మనర్థకమ్మెయౌఁ;
బాత్రముఁ జేతఁబట్టుకొని పొంగురువోవఁగ గొంతుకన్ దగన్
జెత్తది రేగిపోవ రొద జేయఁగ నేమిఫలంబు గల్గుఁ? దాఁ
జిత్తము మాత్రమేదొ పెనుక చెత్తపయి న్నిలుపంగ బుద్ధుఁడా!

ఉ॥ ఈయిలఁగల్గు భాగ్యముల నెల్లనుఁ గోరి దురాశచే జను
ల్రేయిబవ ల్శ్రమించి పలురీతులఁ గ్రిందును మీదు నెంచుచున్
బోయెదు దానికై మిగులఁ బొక్కుచుఁ బోరుచుఁ మీదటం భళీ!
వేయి శుభమ్ములున్న నొకవీసముఁ గానరు కాదె బుద్ధుఁడా!

శా॥ నేనంచు న్నొక గోడఁ గట్టుకొని, యానే నన్న దే శాశ్వతం
బౌనంచున్ గడు భ్రాంతిఁ జెంది,మిపుల న్నారాటముం బొంద, వా
యానందమ్మొకటో మాయమై చనఁగ, నాయా దుఃఖభారమ్ము చేఁ
గానంజాలను 'సంఘ ధర్మము' నిసీ! కాసంతయున్ బుద్ధుఁడా!

శా॥ నేను న్నేనని నిక్కుటేలనో కదా! నేనన్న నేమో తగ
న్నీ నాయొజ్జలు తెల్పి చెప్పఁగల రే? నీకంటె వేరన్న వి
జ్ఞానమ్మొక్కఁడు దక్కనింకఁగల దే జ్ఞాతమ్మునో భేద మా
పై నాకు న్మరి నీకుఁ బిండమున రూపంబందునన్? బుద్ధుఁడా!

శా॥ నీవు న్నేనను తారతమ్యమె కదా, నీవన్న విన్నాణ మ
న్నాభన, మ్మద్ది యవిద్యఁగాదె బలియు; న్నెబ్బపై నిగారింపులన్
జావంబోవ దదెప్పు; దుష్టమగు నే సాంగత్యము న్వీడి, యే
వేవోగాం కెమకోక్కల న్వదలి జీవింప న్వలె న్బుద్ధుఁడా!

ఉ॥ ఆత్మయనంగ సంస్కృతముసందున నేనను మాటకు న్నమ;
మాత్మత్మ పదార్థమొండు కలదా, యెటనైనను రూపవంతమై?
యాత్మకె యర్థమెద్దియును నైన స్ఫురింపని యప్పుడింక వి
శ్వాత్మయ దేడ? నర్థమును వాక్కును వేరటులౌను? బుద్ధుఁడా!

ఉ॥ 'ఏ'నన నొక్కభావమన నెట్లది నిత్యమగు? న్నిరంతర
మ్మేననుచు న్మనుష్యుఁడిల నెన్నియొమారులు పల్కఁగాదె? యా
నేను లవన్నియు న్నొకటె? నేనన : రూపము, వేదనో, సువి
జ్ఞానమొ,సంజ్ఞయో,మరియుసంస్కృతియో యగుచుండుబుద్ధుఁడా!

శా॥ ఏనే లేనపుడింక నాదియనఁగా నేమున్నదో యిచ్చటన్?
దానిన్ దీపనిఁగోరి, యత్నమున సద్దాసి న్నేసందెచ్చి, యా
పైనం దానిని రక్షసేయుకొఱకై పాట్లెన్నియో సైచియున్,
బోనీకుండఁగ నాపనెట్లు? కడుదుర్బోధమ్ము, సూ బుద్ధుఁడా!

ఉ॥ స్కంధము లైదును న్నరయఁ జాల ననిత్యములౌటఁ జేతఁ ద
ద్బంధము లూడఁడెన్న గుహాబాధల న్నిటిఁ బారఁద్రోలనే;
సంధనము ల్బలాత్తాశనున కేవలకు న్వెస లాగి వేయఁగా
సంఘుఁడుగాడె తా ననిమిషాళికి నగ్రణి యయ్యు బుద్ధుఁడా!

శా॥ 'నేనే' లేదఁట కాదె, నీవు చెప్పుడు న్నే నన్నమాట న్వశీ!
తేనేలే పెటనే చర్చలఁ; గడుం దీవ్రమ్ముగా పెట్టులం
దైనన్ 'బల్క తథాగతుం'డనుచు బుద్ధాత్ముండవై నీమమున్
బోనీకే గుదిఁగుచ్చియుంటివిట నీ బోధ్యంగము ల్బుద్ధుఁడా!

మ॥ తనకై యొంటె పరార్థమైన నొకటే, ధర్మమ్ముఁ దాఁదప్పి వే
రొనగూడన్వలె భాగ్యభోగ్యములు తా,మూరన్వలెన్ సౌఖ్యము,
ల్ధనముం ధాన్యముఁ గట్టఁబెట్టఁ గొడుకాధార మ్మగుంగాత నా
కనుచున్ గోరెదవండు? వానిద యగున్నర్హత్వమో బుద్ధుఁడా!

శా॥ నా పెండ్లాముకు నల్లపూసయినఁ గాన న్రాదె యన్ జింతయు,
న్నా పుత్రు ల్విరు పేదలయిన నేటుల న్నా పేరు రాణించెడి,
న్నా పెట్టెల్వాడి నట్టిపోవఁగ నొక న్నామాట యేర్వొందుర
న్నాపమ్మద్ది దురాశయుం చనవె నీ ధర్మమ్మునన్ బుద్ధుఁడా!

మ॥ ప్రతివాఁడొక్క కుటుంబము న్నలిపి దర్పంబు న్వాలింగింపఁగా
నతివేగమ్మునఁ గయ్యము ల్పెరిగి యాయాసమ్ముఁ గల్పింపవే?
సతియంచు న్సుతులంచు సంకుచిత సంసారమ్ము నిర్మించి ప
ల్వెతలం బొందఁగనేల! దుష్ప్రథలఁ వే పిడందగు న్బుద్ధుఁడా!

శా॥ తుష్టిన్వీడి స్వయమ్మెగాఁ బ్రజలు సంతుష్టిం బ్రశంసించుచున్
"ఇష్టంబున్న పదార్థము న్నయితము న్వాంఛ్ఛనఁ జేపెక్కదే?
కష్టంబు ల్వెసఁ దాటిపోవుటకు న్నై కామంబుల న్వీడుడీ,
నష్టంబౌ నిల సర్వము"న్న నెద రజ్ఞానమ్మునన్ బుద్ధుఁడా!

ఉ॥ ఇష్టముగల్గినన్ భువిని యెక్కుడుగాఁ దినఁజాల రేరునున్;
గష్టము దాటఁ గోరుటయుఁ గామమె, దానిని వీడఁ గష్టమౌ;
నష్టము గాఁగఁ బోదిలను నామముదక్క నొకేదియుం జుమీ;
తుష్టియుఁ దృష్ణయుం జనుల దుఃఖముఁ దీర్పఁగ లేవు బుద్ధుఁడా!

ఉ॥ పాపములన్నిఁ బోవిడిచి, భావమునన్ బరిశుద్ధుఁడైనచో
నాపదలంట లేవికను నర్హతుఁడంచన నొవ్వు వానిఁ బో;
ఆపయిఁ బుణ్యమొక్కటియు యాతనికిందగు కార్యమౌటచేఁ
బ్రాపయినిల్చు దీనుల కుపాయము సెప్పెను నెప్పు బుద్ధుఁడా!

ఉ॥ పాపముఁ జేయకుండుటయుఁ బాయకఁ బుణ్యముఁ జేయుచుంటయున్
గోపల ద్వేషమోహములు లోభమనంబడు చిన్నెలంబులన్
దోపఁగనీకయుంచుటయు దుఃఖనివృత్తికి నీదుమార్గమౌఁ;
బాపముఁ బుణ్యమొక్కటనఁ బండిత మూర్ఖులు కారె బుద్ధుఁడా!

చ॥ రయమున పీడఁగావలయు రాజ్యము నేని యధర్మమైన దో,
భయమది లేదు తృష్ణయను భారము డించగ నంచుఁ బల్కవే!
నియమిత కర్మల స్వధువ నీతితొలంగు నటంచు గీతలు
న్నియమముఁ జేయు; వానినిల నీమము సేయున దేదొ? బుద్ధుఁడా!

శా॥ గీతాగ్రంథ మనంగ సర్వలోకమే గీర్వాణముం జూపుచున్
'బాతాఖానిఁ' గడంగి పల్కుదురు 'శాభాషం'చు నోరూరఁగన్;
బాతాళమ్మునుఁ ద్రవ్వియెత్తినగుఁ, దద్వైయర్థ్యము ల్దీర్పఁగా
జేతంగాదల బ్రహ్మకేనియనుచున్ జెప్పంగనే బుద్ధుఁడా!

శా॥ ధర్మవ్యాధుఁడనంగ నొక్కఁడిలఁ దా ధర్మంబు రక్షింపఁగాఁ
గర్మణ్యంపయి మాంసవిక్రయమునన్ గాలమ్ముఁ దాఁబుచ్చుచున్
"ధర్మంబన్న నిలంగలట్టి యొకటిన్ దాఁ జంపకుండే సుమీ,
మర్మమ్మిద్ది" యటంచుఁ జెప్పె; నది నీమార్గంబె! సీ, బుద్ధుఁడా!

చ॥ తగవది కాసిపింపఁగనె ధారుణిఁ గొందరు చేరి పెద్దలై
తగవుకుఁ గారణమ్ముఁ గని ధర్మముఁ జెప్పెడి దమ్ము లేక, సీ
తగవులె తప్పటంచు నొక దండుగ తీరుపు నిచ్చిపోవరే!
తగవులఁ జంపఁగల్గు నిల ధర్మము ధైర్యము, రెండె బుద్ధుఁడా!

ఉ॥ మార్పును బొందు నిజ్జగతి మారని దేది లభించు నో కనన్
దూర్పుకుఁ బోవు వాని కిలఁ దోడగు నెట్టులు పశ్చిమంబు తా?
నార్పఁగఁ గోరి దుఃఖముల నాశ్రయమందఁ దపంబులన్ భళీ!
తీర్పఁగ దుర్లభంబులవి తీవ్రమగుం ద్విగుణమ్ము బుద్ధుఁడా!

ఉ॥ సర్వ మనిత్య మైనపుడు శాశ్వతమెట్లగు నాత్మ యిబ్భువిన్?
బర్వములన్ని పుచ్చ మరి పండునె యిక్షువనమ్ము తా, భళీ!
యుర్విని సర్వమున్ క్షణిక మూరక వాదములేల? నెల్లరున్
గర్వము వీడి ధర్మమునుఁ గాంచదగున్ భువి వేగ బుద్ధుఁడా!

చ। క్షణిక మటంచు నీవన నశాశ్వతమం చిల శంకరుండు తా
వణిజులఁ బ్రోగుఁజేసి గరువంబునఁ జెప్పడె? రాజు పల్కఁగన్
గను; తిక భృత్యుడట్ల యనఁగల్గునె మూల్యము వీసమంత? తా
మఠులు మఠమ్ములు న్మరియు మాన్యముల న్సమకూర్ప బుద్ధుఁడా!

ఉ॥ సర్వ మనిత్యమంచు భువిఁ జాటగ నీ వలనాడు, శంకరుం
డుర్వి యసత్యమంచుఁ గడు నుద్ధతిఁ బల్కె; గజంబొకండు వేఁ
బర్విడి రాగఁ బారెచని, భ్రాంతిమునింగియు, లజ్జవీడి, తా
సర్వము మిథ్యయంచుఁ బగసాగడె వాద మికేల? బుద్ధుఁడా!

ఉ। దేహ మనాత్మ మంచు భువిఁ దెల్లముఁ జేయగ నీ, విశన్ భళీ!
సోహామునంచు శంకరుడు శోకమయంబగు నిజ్జగంబుఁ దా
మోహమునందుముంచి కడు మోసము సేయడె! యాత్మసత్యమున్
దేహము మిథ్యయైనఁ గడ తేరునె దుఃఖము మాను? బుద్ధుఁడా!

ఉ॥ దేహముఁబోలె నాత్మయునుఁ దీరుమనుండు క్షణక్షణమ్ము; ద
న్మోహమున న్మునింగి యిక ముక్కను మూసుక సర్వకాలమున్
సోహామునంచు నెంచినను శోకము మాయునె? దుర్భ్రమమ్ము; సం
దేహమువీడి ప్రోక్కఁదగు ధీరత నీదగు త్రోవ బుద్ధుఁడా!

మ॥ ఎఱుఁగంజాలరు మూఢమానవులు తా నేనేమి యూహించినన్
దిరుగంజాలవు దుఃఖముల్వెనుకకున్ ; తీవ్రమ్ము నా తాపము
ల్కరగింపంగ నశక్తము; లోభమికలం గట్టి ల్లహింపంగ లే;
వరయం దృష్ణనుఁగూల్చఁగాదె తొలఁగున్నాఘము ల్వేసన్ బుద్ధుఁడా!

శా॥ తృష్ణాజన్మపరంపరం బనుమఁగా దృష్టి స్మరల్చందగున్;
గృష్ణాయంచు స దా భజించినను నా బూాత్మైన క్షీణించునే?
తృష్ణంభావము వీడి యింక నెస నా దుఃఖంబుఁ బోఁ ద్రోలఁగన్
దృష్ణం జంపఁగఁ బూనుకొందు నిటు సందృష్టిన్ గురూ! బుద్ధుఁడా!

చ॥ పరముగిరమ్ము లేదికను భావన సేయఁగ; ధర్మపూజయు
న్స్మరణయు నిష్ఫలమ్ములను మర్మమెఱింగి చరింతు నింక నా
మరణము నీదు ధర్మమున; మానవజాతి సముద్ధరింపనేఁ
దిరముగ శాసనేసి యిటు దీక్షఁదగ న్వహియింతు బుద్ధుఁడా!

చ॥ గరువము వీడి కానసగు గారవమొప్పఁగి నీదు ధర్మమున్;
బరువది తగ్గిపోదు భువి భారత భూమి కొంకింతయు; న్నికన్
గర మభివృద్ధిఁ జెంది కను గాఢమగున్; ధర నీదు కీర్తియో
వరమయి నేటికిందనఁ, వ్యాసుఁడు నీవుఁడుఁగాదు బుద్ధుఁడా!



ఆచార్య [illegible] శాస్త్రి
అధ్యక్షులు, [illegible], విజయవాడ.

ప్రచురణ:

జనతా బుక్ హౌస్,

గవర్నరుపేట — విజయవాడ - 2.